ఈనాడు
THE LARGEST CIRCULATED DAILY IN ANDHRA PRADESH

# విదేశీ వైద్య విద్యార్థులకు పూర్తి రక్షణ


సెర్గీ

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: భారత్‌తో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు దిల్లీలోని బెలారస్ రాయబార కార్యాలయ కార్యదర్శి సెర్గీ ట్రోట్స్యుక్ అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఫార్చ్యూన్ వల్లభా హోటల్‌లో మెడికో అబ్రాడ్ ఆధ్వర్యంలో బెలారస్‌లో వైద్యవిద్య అవకాశాలపై విద్యార్థులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. భారత్‌తో కలిసి సంయుక్తంగా పలు ప్రాజెక్టులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. వైద్యవిద్యకు సంబంధించి తమ దేశంలో విదేశీ వైద్య విద్యార్థులకు పూర్తిస్థాయి రక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బెలారస్‌లోని గోమెల్ రాష్ట్ర వైద్య విశ్వవిద్యాలయం ఉప డీన్ నటాలియా ఉసవా మాట్లాడుతూ చాలామంది భారత విద్యార్థులు ఇక్కడ వైద్యవిద్య అభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు మెడికో అబ్రాడ్ నిర్వాహకులు రాజారాం తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.